


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 15 ఫిబ్రవరి 2026

పేజీలు 8





# మహా వేడుక.. నేడే మహా శివరాత్రి

- మల్లన్న చెంత జాగరణకు తరలివచ్చిన భక్తకోటి
- శ్రీగిరిలో మిన్నంటిన బ్రహ్మోత్సవ సందడి
- గజ వాహనంపై ఊరేగిన శ్రీశైలేశుడు

2లో


గజవాహనం పై ఆశీనులైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు

బ్రహ్మా,విష్ణు దేవతలచే పూజింపబడే లింగం..నిర్మలమైన మాటలతో శోభించబడిన లింగం.. జన్మ వల్ల పుట్టే దుబాలను నాశనం చేసే లింగం..నీకు ఇవే నా ప్రణామములు సదాశివ లింగం అంటూ ఆ పరమేశ్వరుడి ఎదుట భక్త కోటి ప్రణమిల్లుతోంది.శివరాత్రి గడియలు సమీపిస్తున్న వేళ పాతాళగంగలో భక్తి కెరటం ఎగిసిపడగా..శ్రీశైల పురవీధులు భక్తజనసంద్రంగా మారాయి. శివరాత్రి జాగరణ చేసి మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివస్తుండగా బ్రహ్మోత్సవ వైభవాన్ని చూసేం దుకు రెండు కనులు చాలడం లేదు.


## మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానము




### శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం - యాగంటి క్షేత్రం

బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా.

14.02.2026 తేదిన శనివారం ఉదయం 5 గంటలకు "ధ్వజారోహణము"

15.02.2026 తేదిన మహాశివరాత్రి ఆదివారం ఉదయం 5 గంటల నుండి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము, కుంకుమార్చన, సహస్రనామావళి శ్రీమతి బీసీ ఇందిరమ్మ, రోడ్లు భవనాలు మరియు మౌలిక వసతులు పెట్టుబడుల శాఖా మంత్రి వర్యులు శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి దంపతులచే నిర్వహించబడును.

రాత్రి 12:00గం॥లకు "లింగోద్భవ" ప్రత్యేక పూజలు మరియు తెల్లవారుజామున 4 గంటలకు (అనగా తెల్లవారితే సోమవారం 16.02.2026) శ్రీ స్వామి వార్ల "కళ్యాణోత్సవము" జరుగును.

రాత్రి 7:00గం॥ల నుండి రేలారే రేలా, సాంస్కృతిక కార్యక్రమాలు.

16.02.2026 సోమవారం సా॥ 4:00గం॥లకు నందికోల ఉత్సవము

17.02.2026 మంగళవారం సాయంత్రం 4:00గం॥లకు శ్రీ స్వామివార్ల రథోత్సవము

18.02.2026 బుధవారం ఉ॥ 5:00గం॥ల నుండి రుద్రాభిషేకము, కుంకుమార్చన, శివదీక్ష విరమణ, పూర్ణాహుతి ఉ॥ 9:00గం॥లకు శ్రీ స్వామివార్ల నాగవల్లి, వసంతోత్సవము, తెప్పోత్సవము, సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించబడును.

**ముఖ్య అతిథులు**

శ్రీమతి బైరెడ్డి శబరి పార్లమెంట్ సభ్యులు, నంద్యాల
శ్రీ రామచంద్ర మోహన్, ఎఫ్.ఎ.సి. కమీషనర్, దేవాదాయ శాఖ, విజయవాడ
శ్రీ యస్.యస్.చంద్రశేఖర్ ఆజాద్, ఆర్.జె.సి. దేవాదాయ శాఖ, మల్టీజోన్-2, తిరుపతి
శ్రీ పి.గురుప్రసాద్, ఉప కమీషనర్, దేవాదాయశాఖ, కర్నూలు



శ్రీ బీ. సి. ఇందిరమ్మ, శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి
రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు మౌలిక వసతులు పెట్టుబడులు శాఖా మంత్రి

శ్రీ బి.మౌళీశ్వర రెడ్డి
ఆలయ ఛైర్మన్

శ్రీ డి.పాండురంగారెడ్డి
ఆలయ కార్యనిర్వాహణ అధికారి.




## శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానము మహానంది - నంద్యాల జిల్లా.

### 2026 మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు

తేది : 13.02.2026 నుండి 18.02.2026 వరకు అత్యంత వైభవముగా జరుగును.

కార్యక్రమ వివరములు

| తేది & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 13-02-2026 శుక్రవారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 14-02-2026 శనివారము | సూర్యప్రభ వాహన సేవ | | సింహ వాహన సేవ |
| 15-02-2026 ఆదివారము | రావణ వాహన సేవ | | నంది వాహన సేవ |
| రాత్రి 10:00 గం॥ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము<br>తెల్లవారుజామున 4:00గం॥ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | | |
| 16-02-2026 సోమవారం | శేష వాహన సేవ | రథోత్సవము | పుష్ప పల్లకి సేవ |
| 17-02-2026 మంగళవారం | అశ్వ వాహన సేవ | త్రిశూల స్నానము | పుష్ప శయనోత్సవము |
| 18-02-2026 బుధవారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |



ఎన్.శ్రీనివాస రెడ్డి
కార్యనిర్వహణాధికారి

కావున భక్తులు లక్షలాదిగా తరలివచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/- మహారాజ పోషకులు రూ.51,116/-, రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు

# మహా వేడుక..నేడే మహా శివరాత్రి



పాతాళ గంగలో స్నానం... సర్వ పాప హరణం



కొండ నిండా భక్త జనం... హృదయం నిండా మల్లన్న రూపం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నల్లమల కొండల్లో పంచాక్షరి ప్రణవ నాదం మారుమోగుతుండగా...శ్రీశైల దారుల్లో శంభో శంకర్..హరోం హర.ఓం.నమశివాయ..నినాదాలు హోరెత్తుతుండగా,జయ జయ శ్రీశైల లింగ చక్రవర్తి నమో నమః అంటూ భక్త కోటి కీర్తిస్తుండగా.. శ్రీగిరి క్షేత్రం పరవశించి పోతుంది ఇల కైలాసమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక భరితంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల భాగంగా ఏడవ రోజు శనివారం భ్రమరాంబ సమేతడైన మల్లికార్జున స్వామి గజవాహనం పై విహరించారు. ముందుగా ఉభయ దేవాలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో ఉత్సవమూర్తులను గజవాహనంపై ఆశీనులను చేశారు.ఉభయ దేవాలయల ప్రధానార్చకులు,వేదపండితులు వేద మంత్రాల నడుమ ప్రత్యేక అర్చన,హారతి పూజలు నిర్వహించారు.అనంతరం గజవాహనాధీశులైన స్వామి,అమ్మవార్లను ఆలయ ప్రదక్షిణ చేయించారు. కృష్ణదేవరాయ గోపురం మీదుగా క్షేత్ర ప్రధాన తీసుకువచ్చి గ్రామోత్సవానికి సిద్ధం చేశారు.శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంబించారు.గంగాధర మండపం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం నంది మండపం బయలు వీరభద్ర స్వామి ఆలయం వరకు సాగింది.గజ వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామి అమ్మవార్లను భక్తులు కన్నులార వీక్షించి కర్పూరం నీరాజనాలు సమర్పించారు.గ్రామోత్సవం ముందు నాదస్వరం,కోలాటం, చెక్కభజన,రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం,కొమ్ముకొయ్య నృత్యం,ముంబాయ్ ఢోల్ థాషా, మహిళా వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన,పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన,కాళికా నృత్యం,జాంజ్పథక్,జానపద పగటి వేషాలు,గౌరవనృత్యం, బుట్టబొమ్మలు,తప్పెటచిందు, బీరప్పడోలు,నందికోలసేవ, ఢమరుకం,చిడతలు,శంఖం, పిల్లనగ్రోవి,డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో భక్తులను ఆకట్టుకున్నాయి.

**కృష్ణమ్మకు హారతులు..మల్లన్నకు మొక్కులు :** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వేలాదిగా శ్రీశైలం చేరుకున్నారు.వేకువజామునే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కృష్ణమ్మకు ప్రత్యేక పూజాహారతులు ఇచ్చారు. అనంతరం మల్లన్న దర్శనానికి ఆలయ క్యూలైన్లలో బారులు దీరారు.ప్రశాంత వాతావరణంలో భక్తులందరికీ శ్రీ స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా అధికార యంత్రాంగం కృషి చేస్తుంది. క్యూలైన్ లో వేచి ఉండే భక్తులకు అల్పాహారాన్ని అందజేస్తున్నారు.

## ఆదోని జిల్లా ఉద్యమానికి రెడ్డి సంక్షేమ సంఘం చేయూత

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** గత మూడు నెలలుగా ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని ఉధృతంగా నడిపిస్తున్న ఆదోని జిల్లా సాధన సమితి (జేఏసీ)కి రెడ్డి సంక్షేమ సంఘం చేయూతనిచ్చింది.రాష్ట్రరెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి సంజీవరెడ్డి, ఆదోని డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శేషిరెడ్డిలు శనివారం దీక్షశిబిరం దగ్గరికిచేరుకుని వారికిసంఘీభావం తెలియజేశారు. ఆదోని జిల్లా ఉద్యమ నిర్వహణ కోసం.. జేఏసీ నాయకులు అశోకానందరెడ్డి, కృష్ణమూర్తి గౌడ్, దస్తగిరినాయుడు, వెంకటేష్, కోదండలకు రూ. 25వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సంజీవ్ రెడ్డి, శేషిరెడ్డిలు మాట్లాడుతూవెనుకబడ్డ పశ్చిమకరువుప్రాంతమైన ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల బలమైన ఆకాంక్షను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. ప్రజల సహకారంతో గడిచిన 91 రోజులుగా ఎండనకా, వాననకా దీక్షలతో ఉద్యమాన్ని కొనసాగిస్తున్న జేఏసీ నాయకుల కృషి పట్టుదల ఎంతో అభినందనీయమన్నారు. ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలన్న గొప్ప సంకల్పానికి రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల



రూ. 25వేల నగదును అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

న్యాయమైన డిమాండును కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని, ఆదోనిని వెంటనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, ఆదోని తాలూకా అధ్యక్షులు సంతేకూలూరు ప్రతాప్ రెడ్డి, కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి హరిరెడ్డి, నాయకులు ధర్మేందర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, వేమ రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా యాగంటిలో వృషభాల బలప్రదర్శన

**బనగానపల్లెరూరల్మేజర్,న్యూస్:** ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రైతు సంబరాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగావృషభాలబలప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మెన్ బండి మౌలీ శ్వర రెడ్డి, ఆలయ ఈ.ఓ పాండురంగారెడ్డి తెలిపారు. ఈ నెల 16వ తేదీ సోమవారం నాడు నాలుగు పండ్ల విభాగంలో వృషభాల బలప్రదర్శనను నిర్వహించనున్నారు. మొదటి బహుమతిగా రూ. 40వేలు, రెండవ బహుమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 25 వేలు, నాల్గవ బహుమతి రూ. 20వేలు, ఐదవ బహుమతి రూ. 15వేలు, ఆరవ బహుమతి రూ. 10వేలు, ఏడవ బహుమతి రూ. 8వేలు, ఎనిమిదవ బహుమతి రూ. 5వేలు అందివ్వను న్నారు. న్యూ క్యాటగిరి విభాగంలో వృషభాల బలప్రదర్శన 17వ తేదీ మంగళవారంనాడు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ. 70వేలు, రెండవ బహుమతి రూ. 55వేలు, మూడవ బహుమతి రూ. 40వేలు, నాల్గవ బహుమతి రూ. 30, ఐదవ బహుమతి రూ. 20 వేలు, ఆరవ బహుమతి రూ. 15 వేలు, ఏడవ బహుమతి రూ. 10వేలు, ఎనిమిదవ బహుమతి రూ. 8వేలు అందివ్వనున్నారు. ఈ నెల 18వ తేదీ బుధవారంనాడు సీనియర్ క్యాటగిరి విభాగానికి సంబంధించిన వృషభాల బలప్రదర్శన నిర్వహించనున్నారు. ఇందులో మొదటి బహుమతి యూనికార్న్ బైక్ (రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అందివ్వనున్నారు), రెండవ బహుమతి రూ. 1,25,000వేలు, మూడవ బహుమతి రూ. 100000, నాల్గవ బహుమతి రూ. 80,000, ఐదవ బహుమతి రూ. 60,000, ఆరవ బహుమతి రూ. 40,000, ఏడవ బహుమతి రూ. 20,000వేలు, ఎనిమిదవ బహుమతి రూ. 10,000, తొమ్మిదవ బహుమతి రూ. 8,000వేల రూపాయలు అందివ్వనున్నట్లు ఆలయ ఛైర్మెన్ బండి మౌళీశ్వర రెడ్డి తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ స్వాధీనం

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకొంది. మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోనకు చెందిన వ్యక్తి అక్రమగా తన ట్రాక్టర్ లో మంత్రాలయంలో తుంగభద్ర నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మైనింగ్ అధికారులకు ట్రాక్టర్‌ను అప్పగిస్తున్నట్లు తెలిపారు.



## ఎంపీ బైరెడ్డి శ్రీశైలం పాదయాత్రకు ఇరిగెల సోదరుల సంఘీభావం



సంఘీభావం ప్రకటించిన ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి లోక కళ్యాణార్థం చేపట్టిన శ్రీశైలం పాదయాత్ర శనివారం నాడు వెంకటాపురం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఎంపీని మర్యాద పూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేసి, పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై వారు చర్చించుకున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డాల్ రత్నమయ్య, ముళ్ళ షరీఫ్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలనుభారతిలో అరకొర ఏర్పాట్లు





ఆలయం ముందు వేసిన సేమియానాలు, దర్శనం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక క్యూలైన్లు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం దత్తత క్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలకు శ్రీశైలం దేవస్థానం అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో అరకొరగా ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రికి జిల్లా నలుమూలల నుంచి శివరాత్రి పండుగకు క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. జాగరణ రోజు సప్త శివాలయాలలో విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ శివరాత్రికి మాత్రం శ్రీశైలం దేవస్థానం అధికారులు ఇప్పటి వరకు క్షేత్రాన్ని సందర్శించలేదు. ఏర్పాట్లపై పట్టించుకోలేదు. అక్కడ ఉన్న తాత్కాలిక సిబ్బందితోనే ఆలయం వద్ద భక్తులు సేదతీరేందుకు ప్రత్యేక సేమియానాలు ఏర్పాట్లు చేశారు. భక్తులు దర్శనం చేసేందుకు క్యూలైన్లను, సేమియానాలను సప్త శివాలయాల వద్ద ఏర్పాటు చేశారు.

**క్షేత్రంలో ప్రత్యేక పూజలు :** మహాశివరాత్రి పండుగ సందర్భంగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. సరస్వతి అమ్మవారికి విశేష పూజలు అందిస్తారు. సప్త శివాలయాలలో ఉన్న సప్త శివలింగాలకు అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు జరుపనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. శివరాత్రి సందర్భంగా సంఘమేశ్వరం క్షేత్రంలోనూ ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు.

## శ్రీశైలంలో ముమ్మరంగా బాంబు స్క్వాడ్ తనిఖీలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శ్రీశైలంలో భద్రతా ఏర్పాట్లను పోలీసులు కట్టుదిట్టం చేశారు.జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ బృందా లు క్షేత్ర పరిధిలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాయి. ఘాట్ రోడ్డులోని కల్వర్టులు, రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఇప్పటికే భారీగా తరలిరావడంతో, అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా పెంచారు.

## దేవాలయ నిర్మాణం కొరకు రూ10,016లు విరాళం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ చిన్న కడబూరు అంజినేయస్వామి కి పెద్దకడుబూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి 10,016 రూపాయలు ఆలయ ధర్మకర్త నల్లారెడ్డి కి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి పూజారి నరసింహులు గ్రామ పెద్దలు ఎంజినరసన్న. ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



## దోపిడిని అరికట్టకపోతే పోరాటాలు ఉధృతం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ప్రజారోగ్యాన్ని కాసుల యంత్రంగా మార్చిన మెడికల్, ఫార్మా మాఫీయాల దోపిడిని అరికట్టకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేష్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, డిహెచ్‌పిఎస్ జిల్లా సమితి సభ్యులు విజయ్ కుమార్‌లు పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు సీపీఐ ఆధ్వర్యంలో ఆదోనిలో పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజలు ఏలాంటి చిన్న జ్వరం వచ్చిన వేలకు వేలు చిన్న ఆపరేషన్ చేయించాలని ఆదాయానికి మించి ప్రైవేట్ వైద్యసేవలను కార్పొరేట్ వ్యాపారంగా మార్చి సామాన్య ప్రజల బలహీనతను డబ్బుగా మార్చుకుంటున్న ఆసుపత్రులు, ఫార్మాకంపెనీలు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు సుదర్శన్, లక్ష్మిరెడ్డి, బసాపురం గోపాల్, ఆటో డ్రైవర్ సీనియర్ నాయకులు నరసింహులు, ఈరన్న, కొత్తూరు గంగన్న, ప్రజానాట మండలం నాయకులు ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** దామోదరం సంజీవయ్య 115 వ జయంతి సందర్భంగా బేతంచెర్ల టిడిపి కార్యాలయంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రానికి మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా, ఏఐసిపి అధ్యక్షులుగా సేవలందించారన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో బడుగు,బలహీన వర్గాలకు భూ పంపిణీ చేసిన గొప్ప మహానియుడని అన్నారు. నిస్వార్థంగా ముఖ్య మంత్రిగా ప్రజలకు సేవ చేశారని సొంత ఇల్లు కూడా లేకపోవడం ఆయన నిజాయితీకి నిదర్శనమన్నారు.టిడిపి నాయకులు దళిత నాయకులైనటు వంటి మాధవ కృష్ణ ,కానాల అంజి, శ్రీపతి నాగరాజు, చలపతి వడ్డే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు..సిఐ

**వెల్దుర్తిరూరల్,మేజర్‌న్యూస్‌:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకామేశ్వరి సహిత బ్రహ్మ గుండేశ్వర స్వామి క్షేత్రం నందు ఆకతాయిలు అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్దుర్తి సిఐ యుగంధర్, ఎస్సై ఎం.నరేష్‌లు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.



షాపుల యజమానులతో మాట్లాడుతున్న సిఐ యుగంధర్

ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండం క్షేత్రం నందు దాదాపు 100 మంది స్పెషల్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆకతాయిలు భక్తులను ఇబ్బందులకు గురిచేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు వారికి ప్రజలు, భక్తులు సహకరించాలని సూచించారు. భక్తులు క్యూలైన్ పద్ధతిని పాటించి పోలీసులకు, ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. అనంతరం బ్రహ్మగుండం క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్న దుకాణాల యజమానులకు సైతం హెచ్చరికలు జారీ చేశారు.

## జొన్నగిరి ఎస్సైకు ఘనంగా సన్మానం



**తుగ్గలి,మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని జొన్నగిరి ఎస్సై ఎన్.సి. మల్లికార్జునకు శనివారం బొల్లవాని పల్లె గ్రామానికి చెందిన దళిత సంఘం రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దళిత సంఘం రాష్ట్ర నాయకులు బోల్లవాని పల్లె వీరాంజనేయులు మాట్లాడుతూ జొన్నగిరి ఎస్సైగా ఎన్.సి మల్లికార్జున బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. వివిధ సమస్యలపైపోలీస్‌స్టేషన్‌కు వస్తున్న ప్రజల సమస్యలను కూడా ఇరువురుతో చర్చించి వాటి పరిష్కారానికి కృషిచేస్తూ ఎలాంటి ఘర్షణలకు చోటు ఇవ్వకుండా చూస్తున్నారని తెలిపారు. ముఖ్యంగాదళితులకు, గిరిజనులకు పూర్తిగా న్యాయం జరిగే విధంగా చూస్తున్నారన్నారు. అందువల్లఎస్సైఎన్.సి.మల్లికార్జునకు సన్మానకార్యక్రమాన్నినిర్వహించడం జరిగిందన్నారు.

## చుంచుఎర్రగుడిలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చుంచుఎర్రగుడి గ్రామంలో ఈ నెల 15 నుండి 16 వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ పెద్దలు తెలిపారు.ఈనెల 15న ఉదయం స్వామి వారికి అభిషేకం,ప్రసాద వినియోగం 16న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు.ఉత్సవాలలో భాగంగా వృషభాలకు బండలాగుడు పోటీలు,అలాగే పురుషులకు కబ్బడీ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

## ఆళ్లగడ్డ అర్బన్ ఎస్ఐ గా చిన్న పీరయ్య పదవీ బాధ్యతలు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా చిన్న పీరయ్య శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. టౌన్ సీ.ఐ యుగంధర్‌ను కలిసి ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన సిరివెళ్ల ఎస్సైగా కూడా పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్సై చిన్న పీరయ్య తెలిపారు.



సీఐ యుగంధర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

## ఉచిత పంపిణీకి సిద్ధమైన లడ్డూలు



**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమామహేశ్వరులను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు స్వామి వారి ప్రసాదంగా లడ్డూలను ఉచితంగా అందివ్వడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మ సహకారంతో దాదాపుగా రూ.40వేల లడ్డూ ప్రసాదాన్ని సిద్ధం చేసి భక్తులకు ఉచితంగా అందజేయనున్నారు. గత సంవత్సరం కూడా మంత్రి బి.సి దంపతులు స్వామి వారి ఉచిత లడ్డూ ప్రసాదాలను తమ సొంత ఖర్చులతో పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**-సామాజిక న్యాయసారథి సంజీవయ్య**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు నంద్యాలలో శనివారం ఘనంగా జరిగాయి. మాతృభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారతీ సీడ్స్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ కాదర బాద్ రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సాధారణ



కుటుంబంలో పుట్టి, పట్టుదలతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన సంజీవయ్య ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ఆయన అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ముఖ్యంగా నాగార్జున సాగర్, వంశధార వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన కృషిని స్మరించుకున్నారు. విలువలతో కూడిన రాజనీతిని ఆచరించి చూపిన మహనీయుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య, సేవా రంగాల్లో విశేష కృషి చేస్తున్న డా. గెలివి సహదేవుడు, డా. కురుమేటి కిశోర్ కుమార్ల ను ఘనంగా సత్కరించారు. అనంతరం కవులు సంజీవయ్య జీవిత విశేషాలపై కవితలు వినిపించారు. సాహితీవేత్తలు, రైతు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## రూ.కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు వేగవంతం

**- ఎమ్మెల్యే బీవీతోనే వార్డుల అభివృద్ధి సాధ్యం**

**- 23వ వార్డు టీడీపీ ఇంచార్జి సోమల గూడూరు బాషా**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** 23వ వార్డులో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రూ.కోటి 50 లక్షలతో వార్డులో తాగునీటి పైపులైన్ తోపాటు డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని 23వ వార్డు టీడీపీ ఇంచార్జి సోమల గూడూరు మహబూబ్ భాషాపేర్కొన్నారు. శనివారం వార్డులో జరుగుతున్న తాగునీటి పైపు లైన్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వార్డుకు పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డికు వార్డు ప్రజలు తాగునీటి పైపు లైన్ లేక ఇబ్బంది పడుతున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా గడిచిన 13 రోజులకే తాగునీటి పైపు లైన్ పనులను చేపట్టారని తెలిపారు. అలాగే మునెప్ప నగర్, రాధాకృష్ణ కాలనీ ప్రాంతాల్లో పైపు లైన్ నిర్మాణనాలు చేపట్టారని తెలిపారు. తమ వార్డులో 1 కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో 23వ వార్డు ప్రజల తరపున ఎమ్మెల్యే బీవీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు అభివృద్ధి చెందాలంటే ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణంలోని



పైపు లైన్ పనులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. దింతో వార్డుల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుగిడే నాగరాజు నేత తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత మనిషిలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికితీసే ఒక మహాశక్తి

**- గీతా పరివార్ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంశాపత్రాలు పంపిణీ**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** భగవద్గీత మత గ్రంథం కాదు ప్రతి మనిషిలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికితీసే ఒక మహాశక్తి అని దీన్ని అందరు చదవాలని నెల్లూరు సబ్ కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. మండల కేం. ద్రమైన గోనెగండ్లలోని వీరభద్రస్వామి దేవాలయంలో శనివారం గీతా పరివార్ మరియూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత అభ్యాస వర్గంను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంశా పత్రాలను ఇచ్చే కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు సబ్ కలెక్టర్‌వెంకటరెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నెల్లూరు సబ్ కలెక్టర్ వెంకటరెడ్డి

జ్యోతిని ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ భగవద్గీత గొప్ప తనాన్ని విద్యార్థులకు ఉదహరణలతో వివరించారు. 1893లో చికాకో నగరంలో మత పార్లమెంట్ లో స్వామి వివేకానందులు చేసిన ప్రసంగం భారత దేశ కీర్తిని దశదిశలలో చాటిందన్నారు. ఆయనకు ఆ శక్తి భగవద్గీత నుంచే వచ్చిందన్నారు. భగవద్గీత ఏ మతానికో చెందినది కాదని మనిషి తన జీవనం విదానంలో ఎలా బతకాలో నడుచుకోవాలో నేర్పేదే ఈ గ్రంథం, ఎదైనా సమస్య వస్తే దాన్ని ఎలా ఎదుర్కోకావాలలో తెలిపేదే భగవద్గీత అని తెలిపారు. విద్యార్థులు ప్రశంశాపత్రాలు అందజేవారు. గ్రామ పెద్దలు సురేష్ బాబు, కార్యక్రమ నిర్వాహకురాలు మాదవిలత, మహేష్ గీతా ప్రచార సేవక్ హేమలత, కోడుమూరు విశ్వహిందు పరిషత్ ప్రఖండ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ శెట్టి, సహాయ కార్యదర్శి కాకి రమేష్ పాల్గొన్నారు.

## పుల్వామాకు ఏడేళ్లు..అమర జవాన్లకు ఘన నివాళులు

**పాములపాడు, మేజర్ న్యూస్:** పుల్వామా ఉగ్రదాడి జరిగిన ఏడేళ్లు పూర్తైన సందర్భంగా దేశంకోసం ప్రాణాలు అర్పించిన అమర వీర జవాన్లకు శనివారం ఘన నివాళులు అర్పించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ-కాశ్మీర్‌లో జరిగిన ఈ దుర్ఘటనలో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 40 మంది జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేశ భద్రత కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన జవాన్ల త్యాగం ఎప్పటికీ మరవలేనిదని పేర్కొన్నారు. వారి సాహసం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమన్నారు. అమరులైన జవాన్ల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి వెంకటేష్, మున్నా, మహమ్మద్



గని, పూర్ణ,రమేష్, దివాన్ వెంకటేశ్వర్లు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కృషి,పట్టుదలకు ప్రతీకా దామోదరం సంజీవయ్య

**-బెళగల్ సర్పంచ్ పాండు రంగన్న**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** దగాపడ్డ దళితులకు అండగా నిచ్చిన నాయకుడు దామోదర సంజీవయ్య అన్ని బెళగల్ గ్రామ సర్పంచ్ కొనియాడారు.శనివారం మండలంలో మొదటి దళిత ముఖ్యమంత్రి,దేశరెండవ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య105 జయంతి కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ పాండురంగన్న ఈసందర్భంగా ముందుగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఒక్క బీదదళిత కుటుంబంలో మునెయ్య,సుంకులమ్మ దంపతులు ఐదో సంతానంగా జన్మించి,చిన్న తనంలో తండ్రిని కోల్పోయి,అన్నా సహకారంతో విద్యా బ్యాసం పూర్తిచేసి,కృషి పట్టుదల ఉంటే ఏదేనా సాధించవచ్చుని సాధించి చెప్పిన నాయకుడని,ఒక్క దళిత కుటుంబం నుండి ముఖ్యమంత్రిగా ఎదిగి నీతి నీతినీజాయతీగా దేశ రాజకీయలలో సుస్థిరస్థానం సంపాదించుకొన్న నాయకుడు దామోదర సంజీవయ్య అన్ని నిజంగా అలాంటి నాయకుడు కర్నూల్లో జన్మించడం గర్వకారణమని కొనియాడారు.



సూర్య www.suryaa.com
ఆదివారం | 15 ఫిబ్రవరి 2026

## యాగంటిలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**– ధ్వజారోహణముతో ఉత్సవాలు ప్రారంభం**



ధ్వజారోహణ కార్యక్రమం దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవస్థానం నందు శనివారంనాడు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈ.ఒ పాండురంగారెడ్డి, ఆలయ ఛైర్మెన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉత్సవాల సందర్భంగా గర్భాలయంలో శ్రీ ఉమామహేశ్వరస్వామి విగ్రహాలకు ఎదురుగా ఉన్న అలంకారం మండపంలోని స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలతోపాటు గణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఛండీశ్వర అర్చన, దీక్షా కంకణదారులను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభం వద్ద ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, రాఘవేంద్ర శర్మ, వేద పండితులు, కిశోర్ శర్మలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించేందుకు వీలుగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ః– అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్**
**ః– జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**



గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి ః** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శనివారం బడ్జెట్‌పై ఆమె స్పందిస్తూ మాట్లాడారు. ఇంతటి మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలకు ప్రత్యేక కేటాయింపులు చేశారన్నారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు నిధులు కేటాయించడంతో మన ప్రాంత భవిష్యత్తు మార్చే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి జిల్లా ప్రజల తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని, ముఖ్యంగా సీమ ప్రాంతానికి ఇది కొత్త అవకాశాలను తీసుకొస్తుందని తెలిపారు.

## గోనెగండ్ల -గంజహళ్లి ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేయండి



గ్రామాల మధ్య గుంతలు పడిన ఆర్‌అండ్బి రోడ్డు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్ల, గంజహళ్లి ప్రధానరహదారి గుంతమయంగా మరింది. వాహనాల రాక పోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. కావున ఆర్‌అండ్‌బి అధికారులు రహదారికి మర్మత్తు చేయాలని గోనెగండ్ల, గంజహళ్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పలు మార్లు ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికి ఫలితం కనిపించలేదని గ్రామాల ప్రజలు వాపోత ఉన్నారు. దారి మద్యంలో ఐయ్యకొండ గ్రామం క్రాస్ రోడ్డు దగ్గర కూడా గుంత పడటంతో ఆ గ్రామానికి కూడా వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సివస్తుందని గ్రామస్థులు తెలుపుత ఉన్నారు. గత కొన్ని మాసాలుగా గుంతలు పడిన రోడ్డు వెంట వాహనాలు వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఇప్పటికి 20 నుంచి 30 రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. గోనెగండ్ల నుంచి గంజహళ్లికి 10 నిమిషాలలో వెళ్లే ప్రయాణం గుంతల మయం కారణంగా అరగంట పైగానే పడుతుందని వాహనదారులు తెలుపుతున్నారు. మరో 10 రోజులలో గంజహళ్లి లో బడేసాబ్ ఉరుసు జరగనుంది. రెండు రోజులు జరిగే ఈ ఉరుసుకు దాదాపు 2.50 లక్షల మంది జనం హజరవుతారు. రోడ్డు గుంతల మయంగా ఉంటే రోడ్డ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున సంబందిత అధికారులు స్పందించి రోడ్డుకు మర్మత్తు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ కాంతులతో ముస్తాబైన శివాలయాలు



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో శివరాత్రికి శివాలయాలను భక్తులు విద్యుత్ కాంతులతో ముస్తాబ్ చేశారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం నుండే భక్తులు ఒక్క పూట ఆహారం తీసుకొంటూ శరీరం, మనస్సు ఊవాస వ్రతానికి సిద్ధం చేసుకొని ఇల్లు, పూజమందిరాన్ని శుభ్రం చేసి,శివరాధనకు అవసరమైన భిల్వా దళాలు,పూలు, పూజ సామాగ్రి సమాకుర్చుకుంటూ మానశిక ప్రశంతతతో శివ నమఃస్మరణ చేస్తూ శివాలయాలను విద్యుత్ కాంతులతో సిద్ధం చేశారు.

### శక్తి సవారమ్మదేవి,లక్ష్మమ్మదేవి మహాద్వార ప్రారంభోత్సవ ఆహ్వానం

**హొళగుంద, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో శ్రీ శక్తి సవారమ్మ దేవి లక్ష్మమ్మ దేవిల మహద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 19,20 తేదీలలో జరుగుతున్నట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. అదేవిధంగా శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతాయన్నారు.తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ తనయుడు, టిడిపి యువనాయకుడు రాజేంద్ర గౌడ్ ను హెబ్బటం గ్రామ వాల్మీకి పెద్దలు, నాయకులు, గ్రామస్తులు కలిసి ఆహ్వానం పత్రిక ఇవడం జరిగింది. ఈ దైవ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ,ప్రాంతీయ భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి దేవతల దివ్య ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, హెబ్బటం వాల్మీకి పెద్దలు, నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెస్ విజేతలకు బహుమతులు ప్రదానం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ లో ఏడు సంవత్సరాల లోపు మరియు తొమ్మిది సంవత్సరాల లోపు క్రీడాకారులకు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో విజేతలకు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.రవికృష్ణ, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు ఈ సంవత్సరం జరగబోయే రాష్ట్రస్థాయి 7 సంవత్సరాల లోపు,9 సంవత్సరాల లోపు పోటీలలో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని డాక్టర్ రవికృష్ణ,రామసుబ్బారెడ్డి తెలిపారు. చిన్న వయసులోనే చదరంగం నేర్చుకుని పోటీలలో పాల్గొనడం ద్వారా, వారి ఆసక్తిని,సాధన బట్టి త్వరిత గతిన రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

**విజేతల వివరాలు:** అండర్ –7 బాలుర విభాగంలో మొదటి స్థానం తనీష్,రెండవ స్థానం వశిష్ట సాధించగా,అండర్ 9 బాలుర విభాగంలో మొదటి స్థానం వాసుదేవ్ వల్లభ,రెండవ స్థానం అచ్యుతానంద సాయి విజేతలుగా నిలిచారు. అండర్ 9 బాలికల విభాగంలో మొదటి స్థానం లక్ష్మీ గీతిక,రెండవ స్థానం మోక్షిత, మూడవ స్థానం గగనశ్రీ విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.

**తదుపరి స్థానాలు సాధించి పతకాలు అందుకున్న వారు:** మయాంక్ యాదవ్ , సుప్ర దీస్, ధనుష్ రాయల్, నరసింహారెడ్డి, తనీష్, శశాంక్, నాగచైతన్య,సరోజ్,ఆయాన్.

## రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా 2026 - 27 ఆర్థిక బడ్జెట్

**-రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** 2026 – 27 ఆర్థిక బడ్జెట్ లో అన్ని రంగాలు – వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారని రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల విడుదలైన 2026 – 27 ఆర్థిక బడ్జెట్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 – 27 ఆర్థిక బడ్జెట్ లో అన్ని రంగాలు – వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారని,రవాణా, రోడ్లు ,భవనాలకు రూ. 9,856 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. గతంలో రోడ్లన్నీ అధ్వానంగా మారడంతో ప్రజలంతా నరకయాతన అనుభవించారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కేవలం 9 నెలల్లో రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్దామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఈ ఒక్క ఏడాదిలో రహదారుల అభివృద్ధికి రూ. 3 వేల కోట్ల కేటాయించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన రోడ్లను కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 1280 కోట్లు కేటాయించడం జరిగిందని, 20 నెలల కూటమి పాలనలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనతో కూటమి ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ స్థాయి పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారుతుందని, దేశంలో 25 వ వంతు జనాభా లేని ఆంధ్రప్రదేశ్ నేడు దేశంలో 25% పెట్టుబడులు సాధించడం చంద్రబాబు కృషికి నిదర్శనమన్నారు. అభివృద్ధి- సంక్షేమాలను కలబోతగా రూపొందించిడం తో.. బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత కనిపిస్తోందన్నారు. నిరుపేదలకు అండగానిలిచేందుకు సంక్షేమ పథకాలకు రూ. 91 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాయలసీమను హార్టికల్చర్ గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూము రూ. 30 వేల కోట్ల కేటాయించడం సీమ సమగ్రాభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో సుస్థిరమైన, నమ్మకమైన,బలమైన ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## 2029 లో బుట్టారేణుక ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కావాలంటూ శ్రీశైలంకు పాదయాత్ర

**-ఎమ్మిగనూరు వైసీపీలో లుకలుకలు**




**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు వైసీపీ లో రెండు వర్గాలగా చీలిపోయాయనేది ప్రచారంలో ఉంది. అయితే శనివారం బీ. అగ్రహారం గ్రామం నుంచి గ్రామ సర్పంచ్ రంగారెడ్డి తన అనుచరులు, గ్రామస్థులతో 2029లో వైఎస్ జగన్ సీఎం కావాలి, ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి వైసీపీ కర్నూలు పార్లమెంట్ ఇన్చార్జి బుట్టారేణుక ఎమ్మెల్యేగా గెలవాలని మహాశివరాత్రి పర్వదినం న మల్లికార్జున స్వామికి పూజలు చేసేందుకు పాదయాత్ర చేపట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంకు గత ఐదు నెలల క్రితంవరకుబుట్టారేణుకఇన్చార్జిగా ఉండేది. అయితే ఆ పార్టీలో మారిన రాజకీయ నేపథ్యంలో పార్టీ అధిష్టానం బుట్టా రేణుకను తొలగించి మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడు ఎర్రకోట రాజీవ్రెడ్డి తాలుకా వైసీపీ ఇన్చార్జిగా నియమించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో బుట్టా వర్గం, చెన్నకేశవ రెడ్డి వర్గాల మధ్య ఉప్పునిప్పులా ఉన్నాయి. ఈ పరస్థితుల్లో ఈ పాదయాత్ర నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

## కొలిచే వారికి కొంగుబంగారం పంచలింగేశ్వరుడు

**– ఉత్సవాలకు శ్రీగిరి క్షేత్రం ముస్తాబు– ఈనెల 15నుండి ఉత్సవాలు ప్రారంభం**
**– ఈనెల 16న పార్వతీ పరమేశ్వరులకళ్యాణం**



**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వరుడు కొలిచే వారికి కొంగు బంగారంగా శ్రీ పంచలింగేశ్వరుడు వెలుగొందుతున్నారు. అయితే ఈ పంచలిం గేశ్వరుడు మహిమలతోపాటు ఐశ్వర్యం, ఆరోగ్యం, జ్ఞానం, మోక్షం, సంతానం కలిగిం చేవారని పూర్వ పెద్దలు చేబుతున్నారు. శ్రీగిరి క్షేత్రంలో మూడున్నర అడుగుల ఎత్తులో నవ గ్రహాలను ఎక్కడ లేనివిధంగా సతీసమేతంగా వాహనాలపై ప్రత్యేక మంటపాల్లో నిర్మించ బడింది. ఈనెల 15నుండి 19వ తేది వరకు ఉత్సవాలు అంగరంగ వైభ వంగా నిర్వహించ నున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన, గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం ఉదయం 6గంటలకు సహస్ర పుష్ప సాహిత్య గణపతి హోమం, మధ్యాహ్నం 2గంటలకు పార్వతి పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను బిణిగిరి గ్రామంలోని రామచం ద్రరెడ్డి ఇంటి నుండి పల్లకీలో డప్ వాయిద్యాలతో గ్రామోత్సవంగా నిర్వహించుకొని శ్రీగిరి క్షేత్రం చేరుకుంటుంది. రాత్రి 9గంటలకు విజయ భారతి ప్రజానాట్య మండలి సురబీ హైద్రాబాద్ వారిచే భక్తప్రహ్లాద, భూకైలాస లక్ష్మన్న యాదవ్ ఆధ్వర్యంలో దుర్యోదన మాయసభ ఏకపాత్రాభినయం జరుగును. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయం శ్రీగిరి జ్యోతి దర్శనం జరుగును. అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ నెల 16న స్వామివారికి పంచామృతాభిషేకం, రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు గ్రామ చుట్టు ప్రక్కల ప్రజలేకాకుండా తెలంగాణ, కర్ణాటక, నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకుంటారు. ఈ 4రోజులపా టు బిణిగేరి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. శివరాత్రి ఉత్సవాలకు శ్రీగిరి క్షేత్రాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోబాయమానంగా ముస్తాబు చేస్తున్నారు.



అందరూ సుభిక్షంగా ఉండాలనే....

# పాదయాత్ర

◆ మల్లన్నను దర్శించుకునేందుకు కాలినడకన బయలుదేరిన నంద్యాల డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి



నల్లమల అటవీ మార్గంలో శ్రీశైలానికి కాలినడకన వెళ్తున్న నంద్యాల ఎంపి బైరెడ్డి

ఆత్మకూరు, మేజర్ న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు, ప్రజలు శ్రీశైల శ్రీభ్రమ రాంభిక మల్లికార్జున స్వామివార్ల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వ పాలనలో సుఖసంతోషా లతో సుభిక్షంగా ఉండాలనే నల్లమల అటవీ ప్రాంతం నడక మార్గం ద్వారా శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్నానని నంద్యాల ఎంపీ, లోక్‌సభటీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన శ్రీశైల మల్లేశ్వర స్వామిని ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లన్న దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. అదేవిధం గా నల్లమల అటవీ ప్రాంతంలో వెలిసిన గోసాయి కట్ట శ్రీఆంజనేయ స్వామికి విశేషపూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ రాష్ట్ర, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవా లను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా వెళ్లడం జరుగుతుం దన్నారు. పాలకులపై ఆ శ్రీశైలేశుడు ఆశీస్సులు మెండుగా ఉండాలనే, పాలకులు బాగుంటేనే ప్రజలకు సుపరిపాలన అందిస్తారని, అందుకే మల్లన్నకు ప్రత్యేక పూజులు చేసేందుకు శ్రీశైల దర్శనానికి వెళ్తున్నా నని అన్నారు. శ్రీశైలానికి వేలాది మంది భక్తులు నల్లమల అటవీలో కాలినడక వెళ్లడం జ రిగిందని, పాదయాత్రికులకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సకల వసతులు కల్పించార ని సంతోషం వ్యక్తం చేశారు. అడుగడుగునా అన్నదానాలు, అల్పాహారం, తాగునీరు, ఉచిత వైద్యం,సహాయక చర్యలు, భద్రత, కట్టుదిట్టమైన చర్యలతో అందించిన కల్పించిన వసతులు అభినందనీయమన్నారు. శ్రీశైలంలో శివభక్తులపై లాఠీ ఛార్జ్ చేశారని పాత్రికేయులు ప్రశ్నిం చగా శివస్వా ములపై లాఠీ ఛార్జ్ అనరాదని, మొదటి రోజు అంచనాకు మించి శివస్వాము లు రావడం వల్ల భద్రతా చర్యల్లో భాగంగా వారిని నియంత్రించడం జరిగిందన్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆ పరమ శివుడి కరుణా కటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ ఎస్‌టి కమీషన్ మెంబర్‌ని కలిసిన ఎస్పీ



హన్సీన్ నాయక్‌కు పూల మొక్కను అందచేస్తున్న ఎస్పీ

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో వెలసిన బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారా జ్ 287వ జయంతి ఉత్సవాలు జరుగుతు న్నాయి. ఢిల్లీలో జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యుడుగా కొనసాగుతున్న జాటోతు హుస్సేన్ నాయక్ అనంతపురంకు వెళుతూ శనివారం నగరంలోని ప్రభుత్వ అతిథి గృహా నికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆయనకు పూలమొక్కను అందచేసి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్‌టి అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు వేగవంతం, బాధితులకు చట్టపరమైన సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డిఎస్పీ జె బాబు ప్రసాద్, పట్టణ సిఐలు నాగరాజారావు, శేషయ్య పాల్గొన్నారు.

## మెడికల్, ఫార్మా మాఫియాలపై యుద్ధం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుతో నంద్యాల జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అధ్యక్షతన శనివారం భారీ ర్యాలీ నిర్వహించి నంద్యాల డిఎంహెచ్‌ఓ కార్యాలయాన్ని ముట్ట డించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయు డు, సహాయ కార్యదర్శి పక్కీర్‌సాబ్, కార్పోరేట్ ఆసుపత్రులు దోపిడి, బోగస్ మందులు పేదల ప్రాణాలకు ముప్పు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రంను కార్యాలయంలో సిబ్బందికి అందజేశారు. బోగస్ మందులపై దాడులు చేసి కార్పోరేట్ ఆసుపత్రులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే ఉద్యమాలు చేపడతామని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐటియుసి నాయకులు మురళీధర్, భార్గవ్, లక్ష్మీదేవి, శశిధర్ రెడ్డి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ...

# రూ. 6,090 కోట్ల భారీ బడ్జెట్

◆ మంత్రి ఫరూక్



నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :ఆంధ్రప్రదేశ్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.6090 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్ర బాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించ డమే ఇందుకు నిదర్శనమన్నారు. శనివారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమా నికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ ప్రకటించి దన్నారు. మైనారిటీ వర్గాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నార న్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు మైనారిటీ వర్గాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శనంకు మార్గం సుగమం :** నంద్యాల-మార్కాపురం జిల్లా సరిహద్దుల్లో ఉన్న నాగార్జునసాగర్-శ్రీశైలం పులుల అభయారణ్యంలో ఉన్న శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వెళ్లేందుకు మార్గం సుగుమం అయింది. రెండు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న గుండ్ల బ్రహ్మేశ్వరస్వామి క్షేత్రానికి ద శాబ్దాల కాలం నుంచి ఎంతో పురాతనమైన ప్రాశస్త్య నేపథ్యం ఉంది అశ్వత్థామ మహర్షి చేత ప్రతిష్టించబడిన స్వయంభూ శివలింగ క్షేత్రంగా గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రానికి ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. రెండు రోజులు మాత్రమే భక్తుల సందర్శనార్థం మాత్రమే భక్తుల రాకపో పోకలకు అటవీశాఖ షరతులతో కూడిన రాకపోకలకు అనుమతి ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఏడాది పులుల లెక్కింపు కారణంగా అట వీశాఖ రాకపోకలకు అనుమతులు ఇవ్వలేదు. అయితే పులుల లెక్కింపు కారణంగా రాకపోకలకు షరతులతో కూడిన అనుమతి ఇవ్వడం జరుగుతుంది. మంత్రి ఫరూక్ విజ్ఞప్తిపై చర్యలు తీసుకోవా లని అటవీ శాఖ ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం పవన్ సూచించడంతో ఈ ఏడాది నెలకొన్న సందిగ్ధత వీడింది. 14,15 తేదీల్లో జిబిఎంకు వెళ్లేందుకు భక్తులకు అనుమతి ఇస్తూ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ పివి చలపతిరావు ఉత్తర్వులు జారీ చేశారు. స్పందించిన డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# దామోదరం సేవలు వెలకట్టలేనివి



సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న జనసేన, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ నాయకులు



నివాళులర్పిస్తున్న నాయకులు

కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు వెలకట్టలేనివని జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు అన్నారు. దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం నంద్యాల చెక్‌పోస్టు కూడలిలో సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా చింత సురేష్ బాబు మాట్లాడుతూ 38ఏళ్లకే ముఖ్యమంత్రి పీఠం అధిష్టించి పార్టీలకు అతీతంగా గౌరవం అందుకున్నారన్నారు. తరతరాలు చర్చించు కునేలా సంక్షేమ పథకాలు అమలు చేసి పాలనలో సంస్కరణలకు శ్రీకారం చుట్టార న్నారు. దామోదరం సంజీవయ్య జనసేన నాయకులకి ఎంతో స్ఫూర్తిదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి అడుగుజాడల్లో ప్రజా సేవ చేయాలని అనేకసార్లు నిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన, కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ పిబివి సుబ్బయ్య, వాల్మీ కి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజు నాథ్, కోడుమూరు నాయకులు సంధ్య, విక్రమ్ కుమార్, మైనార్టీ నాయకులు షబ్బీర్, నరసింహ, బజారి, రాజగోపాల్, విజయ్ కుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

**నిస్వార్థ ప్రజాసేవకు నిలువెత్తు ప్రతిరూపం సంజీవయ్య**

నీతి, నిజాయితీ, నిస్వార్థ ప్రజా సేవకు నిలు వెత్తు ప్రతిరూపం రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య అని రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, రాష్ట్ర మాల కార్పొరేష న్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్‌లు అన్నారు. సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా రచ్చబండ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడు కల్లో పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వేడుకల్లో దామోదరం సంజీవ య్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా అమర వీరులకు ఘన నివాళి



రక్తదాతకు సర్టిఫికేట్ ఇస్తున్న కూటమి నాయకులు

డోన్‌రూరల్, మేజర్‌న్యూస్: పుల్వామా దాడిలో రక్తం చిందించి వీరమరణం పొందిన సిఆర్‌పిఎఫ్ జవానులను స్మరిస్తూ అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ రవిశేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిం చారు. డోన్ పట్టణంలోని ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ వారికి శాలువాలతో సత్కరించి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళు లు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైని కులను గుర్తుంచుకోవలసిన అవస రం దేశ ప్రజలందరికీ ఉంద న్నారు. వీర జవానులు లేనిదే మనం లేమని వారు గుర్తు చేశారు. పుల్వామా దాడి మన దేశానికి చీకటిరోజు అవుతుందని, ప్రాణత్యా గం చేసి న వీర సైనికుల సేవలను స్మరించుకోవాలని తెలిపారు. అందుకే ఫిబ్రవరి 14వ తేదిని బ్లాక్ డేగా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్‌ఆర్మీ జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకట రమణ, బీజేపి మండల అధ్యక్షుడు, అడ్వకేట్ బొంకూరి రవికుమార్, బీజేపీయువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పాకుల విజయభాస్కర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు టిఈ.రాఘవేంద్రగౌడ్, జనసేన నియోజకవర్గ నాయకుడు ఆలా మోహన్‌రెడ్డి, డోన్ జెకె టైర్స్ డీలర్ వై.హనుమంతరెడ్డి, ఆంధ్రప్రభ పాత్రికేయుడు ప్రవీణ్‌బాబు, ఈ.మోహన్‌గౌడ్, నాయకులు, రక్తదాతలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# నారాయణ కాలేజీలను సీజ్ చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ జూనియర్ కాలేజీలను సీజ్ చేయాలని ఆర్‌ఏవిఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు. శనివారం రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆద్వర్యంలో నగరంలోని టౌన్ మోడల్ కాలేజీలో ఉన్న ఆర్‌ఐఓ కార్యాలయంలో ఆర్‌ఐఓ లాలప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా విద్యా సంవత్సరం ముగియక ముందే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులే టార్గెట్‌గా నారాయణ జూ. కాలేజీ యాజమాన్యం ముందస్తు అడ్మిషన్లు చేసి రూ.10వేల నుంచి రూ.20వేలు వరకు వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా ఐఐటీ, జెఈఈ, సూపర్ చైనా పేరుతో వివిధ కోర్సుల ఆశ చూపుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఐఓకు వినతిపత్రం అందచేస్తున్న ఆర్‌ఏవిఎఫ్ నాయకులు

# సాధించాలన్న తపన ఉంటే ఏదైనా సాధ్యమే

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సాధించాలన్న తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. కృష్ణ ప్రదీప్ 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ నుంచి ఏపిపిఎస్‌సి, టీజీపిఎస్‌సి పరీక్షల్లో విజయం సాధించిన గ్రూప్-1 విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అందులో భాగంగా రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి ఎంపి నాగరాజు గ్రూప్-1 విజేతలను సన్మానిం చారు. ఈ సందర్బంగా ఎంపి మాట్లాడు తూ ప్రజా సేవను బాధ్యతగా భావించినప్పుడే ఉన్నత పదవులకు అసలైన సార్థకత చేకూరు తుందన్నారు. కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1 విజేతలను సన్మానించిన ఎంపి

# సేవా కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** సేవా కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ తహశీల్దార్ మురారి శంకరప్ప, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డా. రాయపాటి శ్రీనివాస్, వసతి గృహ కార్య నిర్వాహక అధ్యక్షులు చిరంజీవిరెడ్డిలు అన్నారు. శనివారం అన్నపూర్ణ బాలుర వసతి గృహంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పిల్లల పట్ల ఆప్యాయతతో పాటు అవసరమైన సహాయం అందించడం మనందరి బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద బాలురకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్పీ పాపారావు, చూడమణి, రవళి, వసతి గృహ ఇంచార్జ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# 17న సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 19వ విడత బహిరంగ సమావేశం ఈ నెల 17న వెలుగు కార్యాలయం ముందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులు పంచాయతీరాజ్, సర్వశిక్ష అభియాన్ పశు సంవర్ధక శాఖ కింద చేపట్టిన పనులపై ఆయా గ్రామాల్లో నవంబరు 17, 2025 నుంచి ఈ నెల 16,2026 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు చేశారన్నారు. వీటిపై చర్చించడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం కూలీలు, తదితరులు పాల్గొనాలని ఆయన కోరారు.

# దళిత జన బాంధవుడు దామోదరం సంజీవయ్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దళిత జన బాంధవుడు స్వర్గీయ దామోదరం సంజీవయ్య అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్బంగా పార్టీ కార్యాలయం ముందున్న దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పార్టీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు, నాయకులు బతుకన్న, బజారన్న, మహేంద్ర నాయుడు, ఖాజా హుస్సేన్, సూర్య ప్రకాష్ రెడ్డి, మల్లికార్జున, షేక్ రియాజుద్దీన్, లాజరస్, ప్రతాప్, అబ్దుల్‌హై, సౌల్ రాజు, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# విద్య ద్వారానే వివక్షత దూరం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సామాజిక సమానత్వానికి దామోదరం సంజీవయ్య ప్రతీక అని, విద్య ద్వారానే సమాజంలో కుల వివక్షతను నిర్మూలించడం సాధ్యమని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శనివారం దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్బంగా సాంఘీక సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్‌పోస్ట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నంద్యాల చెక్‌పోస్ట్ వద్దనున్న సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో జెసి నూరుల్ ఖమర్ మాట్లాడుతూ 1925లో దళితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేదని, అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో జన్మించిన దామోదరం సంజీవయ్య తన కృషి, పట్టుదలతో రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎదిగారని కొనియాడారు. ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని, అంబేద్కర్ సైతం విద్య ద్వారానే ఉన్నత స్థానాన్ని అధిరోహించారని, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా వెనుకబడిన వర్గాలకు రక్షణ లభిస్తోందని తెలిపారు. అట్రాసిటీ చట్టం అమలులో ఉందని, గతంతో పోలిస్తే సమాజంలో సానుకూల మార్పులు వచ్చాయని వివరించారు. సంజీవయ్య సిఎంగా ఉన్న సమయంలో కార్మికుల హక్కుల కోసం, భూమి లేని నిరుపేదలను భూ పంపిణీ కోసం అనేక చట్టపరమైన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం అనంతరం అట్రాసిటీ చట్టం కింద ఆదోని పట్టణానికి చెందిన తాయప్పకు సాంఘీక సంక్షేమ శాఖలో కావలిగారుగా నియామక పత్రాన్ని జెసి అందచేశారు. సంజీవయ్య జయంతి పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్రీడా పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రాధిక , గిరిజన సంక్షేమ అధికారి సురేష్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారి శ్రీనివాసులు, ఆయా సంఘాల నాయకులు రాధాకృష్ణ, జ్యోతి, సోమన్న, చంద్రప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సంజీవయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెసి నూరుల్ ఖమర్

# మాటతప్పిన సిఎం చంద్రబాబ

**డోన్, మేజర్‌న్యూస్:** అసంఘటిత రంగ కార్మికులకు, సంక్షేమ బోర్డు వేతన జీవులకు వేతనాల పెంపుపై ముఖ్యమంత్రి చంద్ర బాబు మాటిచ్చి తప్పారని, ఇది కార్మిక ద్రోహ బడ్జెట్ అని, బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కార్మికులకు మొండిచెయ్యి చూపారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఆగ్రహించారు. ఈ సందర్బంగా శనివారం పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పి.సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్నటువంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు మాటిచ్చి, నేడు అదే మాటను తప్పి కార్మిక ద్రోహిగా నిలిచారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే వారికి సమాజిక భద్రత, సెక్యూరిటీ లేదని, ఎలాంటి భరోసా ఇచ్చే బడ్జెట్‌లో ప్రస్తావనే లేదని, శ్రమించి పనిచేసే శ్రామికుల శ్రమ దోపిడి చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పచ్చి మోసపూరిత వాగ్దానాలతో నిర్లక్ష్ యం చేస్తున్న పాలకుల విధానాలపై బడ్జెట్‌లో కేటాయింపులు లేకుండా కార్మికులకు ద్రోహం చేసిన కేంద్ర, రాష్ట్ర పాలకు వైఖరికి నిరసనగా భవిష్యత్తులో తాడోపేడో తేల్చుకోవడానికి ఏఐటియుసి ఎర్రజెండా ఉద్యమ సమరానికి సిద్దం అవుతందుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# ఘనంగా సంజీవయ్య జయంతి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి డీఆర్వోతో పాటు కలెక్టరేట్ ఏఓ సుభాకర్‌రావు, దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్బంగా డీఆర్వో మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తరువాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాళ్ళను ఎదుర్కొని తొలి దళిత సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారన్నారు. దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు.



సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఆర్వో, నాయకులు

# ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య





దామోదరం సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న మున్సిపల్, పోలీసు అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నేటి యువతరానికి ఆదర్శప్రాయులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు అన్నారు. శనివారం దామోదరం సంజీవయ్య జయంతి సందర్బంగా వెంకటరమణ కాలనీలోని నగరపాలక తాత్కాలిక కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. సంజీవయ్య జిల్లాలోని పెద్దపాడులో 1921 ఫిబ్రవరి 14న నిరుపేద కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బోనస్‌లు ప్రకటించారని, వృద్దాప్య పెన్షన్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఆయన మన జిల్లాలో పుట్టడం ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, సిబ్బంది వెంకటేశ్వర్లు, వినోద్, విజయ్, నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో...**

తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు నారాయణ, జావేద్, ఆర్‌ఎస్‌ఐలు, ఏఆర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** వైసిపి పార్టీలో పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పాణ్యం నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామానికి చెందిన విజయభాస్కర్ (యువరాజ్) నియమితులైన సందర్భంగా శనివారం ఆయన కాటసాని నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జికె వెంగన్న, ఎంపిపి తిప్పన్న, జడ్‌పిటిసి రంగనాథ్ గౌడ్, ఓర్వకల్లు, హుస్సేనాపురం, కాల్వ గ్రామాల నాయకులతో యువరాజ్ వెళ్లి కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన తనయుడు శివ నరసింహారెడ్డిలను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోపె రమణారెడ్డి, మోహన్ రెడ్డి, నాగ తిరుపాలు, శంకరప్ప, మేకల రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

# నేటి నుంచే మాలిక్ బాబా ఆరాధనోత్సవాలు

డోన్‌రూరల్, మేజర్‌న్యూస్: నేటి నుంచి శ్రీరామచంద్ర మాలిక్‌బాబా 36వ ఆరాధనోత్సవాలు, మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాలిక్ బాబా సంస్థాన్ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుంచి 19వ తేది వరకు జరగనున్న మాలిక్‌బాబా ఆరాధనోత్సవాలలో భాగంగా ప్రతిరోజు మాలిక్‌బాబా, సాయిబాబాలకు ప్రత్యేక అభిషేకాలు, హారతి, సామూహిక దుని పూజలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఐదురోజుల పాటు భక్తులకు అల్పాహారం, అన్నదాన వితరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. 19వ తేది మాలిక్‌బాబా పుణ్యతిథిన రథోత్సవం, 20వ తేదిన నగరోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా భజన మండలి సభ్యులచే ప్రతిరోజు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కావున భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఆరాధనోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.


శ్రీరామచంద్ర మాలిక్‌బాబా సంస్థాన్

# శివ పార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని భీముని పాడు గ్రామంలో వెలిసిన పద్మనాభస్వామి ఆశ్రమంలో ఆదివారం భీమ బ్రహ్మేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 15వ తేదీ ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేరోజు పద్మనాభస్వామికి, పంచ బ్రహ్మలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, ప్రత్యేక హారతులు, తీర్థప్రసాదాల వితరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 10 గంటలకు భజన కార్యక్రమా లు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొనాలని కోరారు.


భీమునిపాడులో వెలిసిన పంచబ్రహ్మలింగేశ్వర స్వామి

# శాంతిరామ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు శిబిరం

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు అంశంపై నాలుగు రోజుల శిబిరం విజయవంతంగా నిర్వహించారు. మొదటి రెండు రోజులు ఆన్‌లైన్, చివరి రెండు రోజులు కళాశాలలో ప్రత్యక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ అక్షయ్ కుమార్ విద్యార్థుల ప్రాజెక్టులు పరిశీలించి విజేతలను ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వి సుబ్రమణ్యం మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎల్ విభాగాధిపతి డా.దేవిడ్ సుకీర్తికుమార్, శిక్షణ నియామకాధికారి కిషోర్ నాయుడు, సమన్వయకర్త జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు ట్రోఫీలు బహుకరణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నంది ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు వంశీధర్, సిఐ వేణుగోపాల్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యానికి క్రీడలు అవసరమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఇదే స్ఫూర్తితో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. జిల్లా జట్టుకు ఎంపికైన 24 మంది క్రీడాకారులు ఫిబ్రవరి 28న విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు శేషిరెడ్డి, సంజీవరెడ్డి, కోచ్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.


పోటీలో గెలిచిన విజేతలు

# సెలవుల్లోనూ పన్ను వసూళ్లు యధాతథం

**కర్నూలు (కెఎంసీ), మేజర్‌న్యూస్ :** సెలవు రోజుల్లో కూడా పన్ను వసూళ్లను యధావిధిగా కొనసాగుతున్నాయని మేనేజర్ ఎన్ చిన్న రాముడు పేర్కొ న్నారు. నగరంలోని వెంకటరమణ కాలనీలో తా త్కాలిక నగరపాలక కార్యాలయంలో పన్ను వసూళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించి, అక్కడి ఏర్పాట్లు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పన్నుల చెల్లింపు దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను చెల్లింపులు నగరాభివృద్ధికి కీలక మని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ బకాయిలను చెల్లిం చాలని కోరారు. సెలవు దినాల్లో కూడా కేంద్రం పని చేయడం ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.


పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మేనేజర్

# షర్మిల రెడ్డి పర్యటనలో స్వల్ప మార్పులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఈ నెల 17న జిల్లా పర్యటనలో స్వల్ప మార్పులు జరిగాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతినాయుడు తెలిపారు. పత్తికొండ మీటింగ్ అనివార్య కారణాల వల్ల రద్దయ్యిందన్నారు. కోడుమూరు నియోజకవర్గం గార్గేయపురంలో కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందన్నారు. ముందుగా షర్మిలారెడ్డి 17న నగరంలోని సి క్యాంపు సెంటర్‌లో పార్టీ పతాకం ఆవిష్కరించి అనంతరం గార్గేయపురంలో జరుగు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటుందని తెలిపారు. ఈ మార్పును పార్టీ శ్రేణులు గమనించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్రాంతి నాయుడు కోరారు.

## శివరాత్రి ఉత్సవాలకు
# సర్వంసిద్ధం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామ సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో జాగరణ రోజున సినీ ఆర్కెస్ట్రాతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా పండుగరోజున శివపార్వతుల కళ్యాణోత్సవం చేపడుతారు. గ్రామంలోని శివాలయం ఇప్పటికే ఉత్సవాలకు ముస్తాబైంది.

# మెడికల్ మాఫియాను అరికట్టాలి



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్ మాఫియా ప్రజలు జీవించే హక్కుపై పరోక్ష దాడి చేస్తోందని, నాణ్యత లేని బోగస్ మందులతో వేలాది మంది ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ కంపెనీల లాభాపేక్ష, కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణి, ల్యాబ్ సెంటర్ల దందా కలిసి సామాన్యులను ఆర్థికంగా, శారీరకంగా దోచుకుంటున్నాయని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువు కాకూడదని, జీవన రక్షఖ మందులను ప్రభుత్వమే తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మునెప్ప, లెనిన్ బాబు, అనకొండ శ్రీనివాసరావు, మహేష్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి, యువజన సమాఖ్య శ్రీనివాసులు, నాగరాజు, భద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఛార్జీలతో మహానంది భక్తులపై భారం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పండుగ సందర్భంగా మహానంది క్షేత్రానికి వెళ్లే భక్తులు నుంచి సాధారణ ఛార్జీ రూ.30లు ఉండగా స్పెషల్ పేరుతో అదనంగా రూ.10లు వసూలు చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రూ.30లు ఉండే ప్రయాణానికి రూ.40 వసూలు చేయడం అన్యాయమని భక్తులు ఆరోపిస్తున్నారు. పండుగ రోజులను అవకాశంగా తీసుకుని ఈ అదనపు భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. అదనపు ఛార్జీలను వెంటనే రద్దు చేసి సాధారణ చార్జీలతోనే సేవలు అందించాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సైన్స్‌ఫేర్‌లు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నడిగడ్డలోని రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో రాయల్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్, కరస్పాండెంట్ ఇసాక్ వలి పర్యవేక్షణలో స్పార్క్ ఎడ్యుకేషనల్ సైన్స్‌ఫేర్-2026 శనివారం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ యువనాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని ఇలాంటి సైన్స్‌ఫేర్‌లు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో నలంద కరస్పాండెంట్ ఉత్తేజ్, నవభారత్ పాఠశాల మోహిన్, పాఠశాల కరస్పాండెంట్ హుసేన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.


సైన్స్‌ఫేర్‌ను పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫయాజ్

**ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ డే :** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థుల వీడ్కోలు వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ యువ నాయకుడు ఫయాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ ఆశీస్సులతో కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరీముల్లా, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్, ఉర్దూ డీఐ అస్మద్దీన్, డీఐఈఓ సుబ్బారావు, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సోమశేఖరప్ప, తదితరులు పాల్గొన్నారు.

### సింహ శేష వాహనంపై విహరించిన...

# పార్వతీ పరమేశ్వరులు

## స్వామివార్ల కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు బహూకరణ



సింహ వాహనంపై దర్శనమిస్తున్న స్వామిఅమ్మవార్లు



శేష వాహనంపై కొలువుదీరిన స్వామిఅమ్మవార్లు



ముత్యాల తలంబ్రాలను అందిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం సింహ వాహనంపై, సాయంకాలం శేష వాహనంపై స్వామి వార్లు ఆలయ మాఢవీధులలో విహరించారు. శనివారం ఉత్సవాలలో రెండవ రోజున మూలవిరాట్‌లైన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారాంభట్, హనుమంతు శర్మ, జ్వాలా చక్రవర్తిల వేదమంత్రాలతో స్వామి వార్లకు అభిషేకార్చన పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వార్లను ఉదయం సింహ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక అలంకారాలు చేశారు. ఈఓ శ్రీనివాస్ రెడ్డిచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యాగశాలలో శతఛండీ హోమాలను నిర్వహించారు. సాయంకాలం నిత్యకైంకర్యాలను నిర్వహించారు. రాత్రి స్వామి వార్లను శేష వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక అలంకారాలు చేశారు. ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డిచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితులు వేద మంత్రాలతో నిర్వహించారు. స్వామి వార్లకు అష్టావిద మహామంగళహారతులు, వేదమంత్ర, మంగళ వాయిధ్య నీరాజనాలు సమర్పించారు. అనంతరం వేలాది మంది భక్తుల ఓంకార నామస్మరణలతో ఆలయ మాఢవీధులలో స్వామి వార్ల గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

**ముత్యాలు బహుకరణ :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వార్లకు నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి నంద్యాలకు చెందిన భవనాశి కుటుంబ సభ్యులు ముత్యాల తలంబ్రాలను అందించారు. స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో ఈ ముత్యాల తలంబ్రాలను వినియోగించనున్నారు.

**కళ్యాణానికి దాతల సహకారం :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి వార్లకు నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి దాతలు సహకరించినట్లు ఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన చావలి వెంకటసత్య నారాయణ మూర్తి, అనిలజ దంపతులు కళ్యాణ మహోత్సవానికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# స్వామి అమ్మవార్ల సేవలో పీఠాధిపతి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి, అమ్మవార్లను జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ చెన్న సిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహా స్వామీజీ శనివారం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద స్వామీజీకి ఉభయ దేవాలయాల అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు స్వామీజీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

### రాష్ట్ర అభివృద్ధిని...

# పరుగులు పెట్టించేలా బడ్జెట్

◆ మంత్రి టీజీ భరత్



మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3,32,205కోట్లతో ప్రవేశపెట్టిన 2026-27వార్షిక బడ్జెట్ రా ష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లడంతో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టించేలా ఉందని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం బడ్జెట్‌పై ఆయన ఓ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థుల నుండి రైతులు, వ్యాపారులు, పేదలు, మహిళలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ అన్ని సామాజిక వర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూర్చే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షే మ పథకాలకు పెద్దపీట వేశామన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంతో నష్టం జరిగిందని, సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృ ద్ధిలో రాష్ట్రం ఎంతో ముందుకె ళ్తోందన్నారు. అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. బడ్జెట్‌లో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కోసం రూ.30వేల కోట్లు కేటాయించడం గొప్ప విష యమని పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు చేయ డం వల్లే పెట్టుబడుల్లో రాష్ట్రం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అందరికి అనుకూలమైందన్నారు.







